క్లుప్తంగా

ఆదిలాబాద్‌రూరల్ సీఐగా సైదారావు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్‌రూరల్ సీఐగా సైదారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ రఘుపతి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐని సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిశారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

ఎదులాపురం: బీసీ కుల, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించనున్న రుణ సాయం కోసం దరఖాస్తు గడువు పొడగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడుతున్నారని, పక్షం రోజుల క్రితం దరఖాస్తులు చేసిన వారికి రాలేదన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బేల: మండల కేంద్రంతో పాటు చప్రాల, సాంగిడి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు మంగళవారం ఉదయం 8నుంచి 11 గంటలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆశాఖ ఏడీఈ మహేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని 132కేవీ సబ్‌స్టేషన్ నుంచి బేలకు వచ్చే 33కేవీ లైన్ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

గ్రామదేవతలకు పూజలు

బోథ్: బోథ్ మండలంలోని సొనాల గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు పండాలని సోమవారం గ్రామ దేవతలకు ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో రాజరాజేశ్వర ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వన భోజనాలు చేశారు. దేవతలకు నైవేద్యం సమర్పించారు.

ఉత్తమ లెక్చరర్లుగా ఎంపిక

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్లు ప్రతాప్ సింగ్, శ్రీనివాస్, తిరుపతి, నర్సింగ్‌రావులు ఉత్తమ లెక్చరర్లుగా ఎంపికయ్యారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని టీఎస్‌జీవోలో జరిగే విద్యాదినోత్సవంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా సురేశ్

బోథ్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను ప్రకటించింది. కాగా బోథ్ మండలానికి చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయులు వైద్య సురేశ్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. మండలంలోని ధన్నూర్(బి) గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

కంచి పీఠాధిపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్: కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి ఆదివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. స్వామీజీకి బ్రాహ్మణ సమాజ్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని తిరుపెల్లి శ్రీరామాలయంలో భక్తుల దర్శనార్థం ఉన్న స్వామీజీని ఎమ్మెల్యే జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ దర్శించుకున్నారు.

రిలే నిరాహార దీక్షలు

కైలాస్‌నగర్: దివ్యాంగులకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. గత 21 రోజులుగా ధర్నా చేస్తున్న అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. దివ్యాంగులు సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వేదిక జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్, దివ్యాంగులు షఫీఖాన్, సీహెచ్ రాజు, రితిక, అంజాద్‌ఖాన్ పాల్గొన్నారు.

సమస్యల వెల్లువ

బేల: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం ఆశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో సమస్యలు వెల్లువెత్తాయి. ఎక్కువ విద్యుత్ బిల్లులు, శిథిలావస్థవు, వంగిన స్తంభాలు, వ్యవసాయ విద్యుత్, తదితర సమస్యలను వినియోగదారులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ట్రాన్స్‌కో ఏడీఈ మహేందర్, ఏఈలు నగేశ్, గంగాధర్, సబ్ ఇంజనీర్‌లు వినోద్, సుశాంత్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎంపీపై చర్యలు తీసుకోవాలి

ఎదులాపురం: ఎంపీ ల్యాడ్స్ నిధులను తన సొంత ఖర్చులకు వాడుకున్న ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావుపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఇతర పార్టీల ప్రజాప్రతినిధులపై ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్న కేంద్రం బీజేపీ ఎంపీపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో స్పష్టం చేయాలన్నారు.

ఘనంగా 'హరిత' దినోత్సవం

- మొక్కలు నాటిన అధికారులు, నాయకులు



ఇంద్రవెల్లి: మొక్కలు నాటుతున్న అధికారులు



బోథ్: మొక్కకు నీరు పోస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

ఇంద్రవెల్లి: నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించాలని ఎస్సై సునీల్, అటవీశాఖ అధికారి సంతోశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం, అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, ఎంపీడీవో పుష్పలత, సర్పంచులు కోరెంగా గాంధారి, యేర్మ జాకేశ్వర్, కోవ రాజేశ్వర్, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, ఎఫ్ఎస్‌వోలు నర్సయ్య, చంద్రరెడ్డి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ తుల శ్రీనివాస్ మొక్కలు నాటారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సురేందర్ యాదవ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫారెస్టు రేంజ్ అధికారి తొడిశెటి ప్రణయ్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మణ్, సర్పంచులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ అన్నారు. సోమవారం బీర్సాయిపేట అటవీ క్షేత్రాధికారి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీపీ జైవంత్‌రావు, సర్పంచ్ అంకవ్వ, బీర్సాయిపేట ఎఫ్ఆర్‌వో గులాం మొయినొద్దిన్, ఎస్సై సుమన్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో హరిత దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ ఎస్తేర్ వర్ష, ఎంపీడీవో సురేశ్, సర్పంచ్ ఓరగంటి నర్మదా పంచాయితీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ గీరయ్య, ఎంపీవో హతుల్ కుమార్, తోకల చిన్న రాజన్న, ఫర్వీన్ బేగం, ఓరగంటి పెంటన్న పాల్గొన్నారు.

నార్నూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సిబ్బందితో కలిసి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కాంబ్లే బాలాజీ మొక్కలు నాటారు. ప్రతిఒక్కరూ మొక్కలు పెంచడంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు వెంకట రమణ, సుజాత, గజానంద్, కృష్ణవేణి పాల్గొన్నారు.

బేల: ప్రతిఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీపీ శాక్రే వనిత గంభీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్‌కుమార్, సర్పంచ్ ఇంద్రశేఖర్, ప్రత్యేకాధికారి గేడాం నవీన్, అటవీశాఖ బీట్ అధికారి, బీఆర్ఎస్ నాయకులు సతీష్‌పవార్, తన్వీర్‌ఖాన్ పాల్గొన్నారు.



ఇచ్చోడ: మొక్క నాటుతున్న ఎంపీపీ ప్రీతంరెడ్డి

ఇచ్చోడ: పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిదని ఎంపీపీ ప్రీతంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల్లో ఆయన మొక్కలు నాటారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం హరితహారం ద్వారా మొక్కలు నాటుతుందన్నారు. కార్యక్రమంలో ఇచ్చోడ ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ యూనస్‌సలీం, ఎస్సై శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అడవులతోనే మానవ మనుగడ

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే బాపురావు

తాంసి: అడవులతోనే మానవ మనుగడ సాధ్యమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం తాంసి మండలంలోని వడ్డాడి మత్తడివాగు ప్రాజెక్టు వద్ద దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన హరిత దినోత్సవంలో పాల్గొన్నారు. ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన సంపద వనాన్ని ప్రారంభించి, మొక్కలను నాటారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజు, సర్పంచ్ సౌందర్య, ఏపీడీ రాథోడ్ రవీందర్, ఎంపీడీవో భూమయ్య, ఏవో రవీందర్, ఏపీవో విజయ, ఎంపీవో సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణలో పెరిగిన అడవుల శాతం..

నేరడిగొండ: తెలంగాణలో అడవుల శాతం పెరిగిందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో హరిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం నుంచి బోథ్ ఎక్స్‌రోడ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కుంటాల సోమన్న అర్బన్‌పార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇచ్చోడ ఎఫ్‌డీవో బర్నోబా, ఎఫ్ఆర్‌వో గణేశ్, జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, రుక్మాన్ సింగ్, వైస్ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు తాహెర్, శివారెడ్డి, నారాయణ రెడ్డి, సర్పంచులు పెంట వెంకటరమణ, జంగు, సురేందర్ యాదవ్, ఎంపీడీవో అబ్దుల్ సమద్ పాల్గొన్నారు.

'వసతుల కల్పనలో ఎమ్మెల్యే విఫలం'



కాలనీవాసులతో మాట్లాడుతున్న పాయల్ శంకర్

ఆదిలాబాద్: నియోజకవర్గంలో కనీస వసతుల కల్పనలో ఎమ్మెల్యే జోగు రామన్న విఫలమయ్యారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ కాలనీలో సోమవారం పర్యటించి, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి వేలకోట్ల నిధులు వెచ్చించామని చెప్పుకునే ఎమ్మెల్యే ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్, ఆరిఫ్, జాబీర్, ముకుంద్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

ఆదిలాబాద్: బీజేపీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ మోర్చా నాయకులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో నాయకులు రత్నాకర్ రెడ్డి, సుహాసినిరెడ్డి, గంగారెడ్డి, బోయర్ విజయ్, మయూర్‌చంద్ర మహేందర్, రామ్‌దాస్ పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు లాలా రాధేశ్యాం కృషి

ఆదిలాబాద్: హిందూ ధర్మ పరిరక్షణకు జిల్లా బీజేపీ తొలితరం నాయకుడు స్వర్గీయ మున్సిపల్ చైర్మన్ లాలా రాధేశ్యాం కృషి చిరస్మరణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోశ్ రావు, శంకర్, షాహిద్, చిత్రు, సంజీవ్, సంతోశ్‌రెడ్డి, కృష్ణరెడ్డి, వామన్, అఖిల్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని చిల్కూరిలక్ష్మినగర్ వార్డులో డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, ఏఐసీసీ సభ్యురాలు గండ్రత్ సుజాత, సంజీవ్ రెడ్డి, నగేశ్‌లు పాల్గొన్నారు.

బోథ్: బోథ్ కాంగ్రెస్ కార్యాలయంలో మండల కన్వీనర్ కుర్మె మహేందర్ కేక్‌కట్ చేశారు. ధన్నూర్ గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల మల్లేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణలు కేక్‌చేశారు. కార్యక్రమాల్లో ఎల్‌డీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పసుల చంటి, ప్రఫుల్ చంద ర్ రెడ్డి, నాజర్ అహ్మద్, బత్తుల రమేశ్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని హస్నాపూర్‌లో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు జావేద్, ఉప సర్పంచ్ నెదునూరి అశోక్, సీనియర్ నాయకులు గణేశ్‌సింగ్, షేక్ జావేద్, సతీశ్, విష్ణు, విఠల్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్ ఖాన్, మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, మైనార్టీ చైర్మన్ ముస్తాఫా, ఎంపీటీసీ జాహెద్, భీమన్న పాల్గొన్నారు.

గుడిహత్నూర్: తోషం గ్రామంలో ఏఐసీసీ సభ్యుడు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. నియోజకవర్గ ఇన్‌చార్జి గోమసు శ్రీనివాస్, నాయకులు న్యాయవాది మల్లారెడ్డి, కుమ్రం కోటేష్, మల్యాల కరుణాకర్, నాగ్‌నాథ్ అప్పా, మజీత్, ఆసిఫ్‌ఖాన్, ఆరీఫ్‌ఖాన్, సలీం, భోజన్న, ఆత్రం గంగారాం పాల్గొన్నారు.

'రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి'



తాంసి: వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

నేరడిగొండ: రెండోవిడత గొర్రెలను వెంటనే పంపిణీ చేయాలని గొర్ల సంఘం మండల అధ్యక్షుడు మర్ల విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం సభ్యులతో కలిసి తహసీల్దార్ పవన్‌చంద్రకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీ కోసం పది నెలల క్రితం జిల్లాలోని దాదాపు 3 వేల మంది లబ్ధిదారులు అప్పులు చేసి వాటా చెల్లించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో గొర్రెలను పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ఓర్స భూమన్న, చిన్న రాజేశ్వర్, మర్లరాజు, చంద్రశేఖర్, గోప మల్లయ్య, రమేశ్ మర్రి రాజేశ్వర్, భూస రమణయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

సిరికొండ: తెలంగాణ ప్రభుత్వం గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని మండల కేంద్రంలోని యాదవ సంఘం సభ్యులు సోమవారం తహసీల్దార్ ఎస్తేర్ వర్షకు వినతిపత్రం అందించారు. మండలాధ్యక్షుడు గోర్ల రాజన్న, మల్లేశ్, బత్తిని రాములు, లక్కం మల్లేశ్, అంజన్న, విలాస్ పాల్గొన్నారు.

తాంసి: గొల్ల, కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు కాడిగిరి సుధాకర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం గత ఐదేళ్లుగా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో సభ్యులు నవీన్ యాదవ్, రామన్న యాదవ్, రాకేశ్, యాదవ్, రాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షిస్తాం

ఆదిలాబాద్‌రూరల్: ప్రజలకు ప్రాణవాయువును అందించే మొక్కలను సంరక్షిస్తామని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని న్యూ హౌజింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన హరితదినోత్సవంలో పాల్గొని, మొక్కలకు నీరుపోశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం హరితహారం ప్రవేశపెట్టి పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పచ్చదనం పెంపు కోసం ప్రత్యేక దృష్టి సారించడంతో ఇటీవల గ్రీన్‌సిటీ అవార్డు గెలుచుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, కౌన్సిలర్‌లు పవన్ నాయక్, అలాల్ అజయ్, అశోక్ స్వామి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కైలాస్‌నగర్: పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సూచించారు. మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జియో మెడి హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం షుగర్ వ్యాధిపై కార్మికులకు అవగాహన కల్పించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, సూచనలు చేశారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యకర జీవనం గడపాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, వైద్యులు సందీప్ ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భీమ్ ఆర్మీ కార్యవర్గాన్ని పటిష్టం చేస్తాం

ఆదిలాబాద్‌రూరల్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భీమ్ ఆర్మీ కార్యవర్గాన్ని పటిష్టం చేస్తామని భీమ్ ఆర్మీ ట్రస్టు సావిధన్ రాక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రశాంత్ నిమస్కార్ అన్నారు. దుర్గం ట్రస్టు చైర్మన్ దుర్గం శేఖర్ చేపడుతున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దుర్గం ట్రస్టు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. భీమ్ ఆర్మీకి తమ వంతుగా పూర్తి సహకారం ఉంటుందన్నారు. సమావేశంలో భీమ్ ఆర్మీ జాతీయ ఉపాధ్యక్షుడు భూషణ్ దేవగాడే, దళిత్ దయ్ కాంబ్లే, విక్కీ, బాబ్లు, బాబాసాహెబ్ కాంబ్లే, రమాబాయి పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నేరడిగొండ: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేరడిగొండ: మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం బోథ్ నియోజకవర్గ కోఆర్డినేటర్ తోట శివన్న అన్నారు. సోమవారం తహసీల్దార్ పవన్‌చంద్రకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. మున్నూరు కాపులు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇచ్చోడ మండల కమిటీ అధ్యక్షుడు నరాల రమణయ్య, కులస్తులు బొలిశెట్టి రాములు, గంధం నవీన్, కాడారి లింగన్న, తీగల నవీన్, బొర్ర నవీన్, సింగం పరమేశ్, గంధం మోహన్, రాంగుడ్ల రాజేశ్వర్, మనోహర్ పాల్గొన్నారు.

తాంసి: మున్నూరుకాపు కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు భగువాండ్లు, అనిల్, కొడాల మహేందర్, సంతోశ్, నారాయణ, అరుణ్ పాల్గొన్నారు.

సిరికొండ: ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఎస్తేర్ వర్షకు సంఘం సభ్యులు సోమవారం వినతిపత్రం అందించారు. ప్రభుత్వం అందిస్తున్న బీసీ సంఘం రుణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు బోడ్డు దత్తు, అనిల్, సాయిని ప్రభాకర్, బోడ్డు రమేశ్, సాయి పాల్గొన్నారు.

ఇచ్చోడ: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ మోహన్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. కాపులందరికీ బీసీబంధు వర్తింప చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ తోట శివన్న, నరాల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

బోథ్: మండలంలోని ఘన్‌పూర్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద సోమవారం ఎక్సైజ్ అధికారులు గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ రాజమౌళి కథనం ప్రకారం.. గుట్టపక్కతండా గ్రామానికి చెందిన రాముసింగ్ వద్ద 500 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని అతన్ని రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారం

ఉట్నూర్‌రూరల్: బీఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారం చేస్తోందని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ విమర్శించారు. శనివారం ఆయన నివాసంలో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ విఫమయ్యారని మండిపడ్డారు. సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు. సమావేశంలో రాజశేఖర్, కొమ్ము రాంచందర్, రామగిరి వేణు, రాథోడ్ శేషరావు, వాసు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాలలకు వాహనాలు ఇవ్వొద్దు



మాట్లాడుతున్న క్షమాదేశ్‌పాండే

బేల: తల్లితండ్రులు 18 సంవత్సరాల లోపు బాలలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు. సోమవారం మండలంలోని దోప్టాల పంచాయతీ కార్యాలయంలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలను నడుపరాదని, ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఉచిత న్యాయ సలహాలు, సేవల కోసం ప్రజలు జిల్లా న్యాయసేవా సంస్థను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాకేశ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి జోగు ప్రణయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేటితో ముగియనున్న జొన్న కొనుగోళ్లు

బోథ్: బోథ్ మార్కెట్‌యార్డు పరిధిలో జొన్న కొనుగోళ్లు మంగళవారంతో ముగుస్తుందని సెంటర్ ఇన్‌చార్జి గోలి స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు జొన్న పంటను మంగళవారం తీసుకురావాలని కోరారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

నేరడిగొండ: బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును నేరడిగొండ జామ మజ్జిద్ కమిటీ సభ్యులు సోమవారం సన్మానించారు. ఈద్గా ప్రహరీ నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూరు చేయడంతో కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, తిత్రే నారాయణ్ సింగ్, దావుల భోజన్న, జామ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ వాజిద్, సయ్యద్ సబీర్, హాజీ యూసుఫ్, సయ్యద్ అహ్మద్ పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా సూర్యకిరణ్

ఆదిలాబాద్: బీజేపీ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా మేకల సూర్యకిరణ్ నియామకమయ్యారు. ఈమేరకు బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ నియామక పత్రం అందజేశారు.

చెక్కుల పంపిణీ

బోథ్: మండలంలోని పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎంపీపీ తుల శ్రీనివాస్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. కేశవ్‌గూడ గ్రామానికి చెందిన కోవ భీంరావ్‌కు రూ. 38 వేలు, కుచలాపూర్ గ్రామానికి చెందిన చిన్నయ్యకు రూ. 28 వేల విలువ గల చెక్కులను అందజేశారు.

రేపు సీపీఐ సమావేశం

బోథ్: సీపీఐ మండల సమావేశం ఈనెల 21న మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు మండల ప్రధాన కార్యదర్శి గోదావరి తెలిపారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో గోవర్ధన్, దాస్, నరేశ్, భోజన్న, సుమేర్, జాదవ్ చందర్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు సన్మానం

ఇంద్రవెల్లి: మండలంలోని పిట్టబొంగరం దిశ మోడల్ స్కూల్ విద్యార్థులు చిత్రలేఖనంలో ప్రతిభచాటి జిల్లా కలెక్టర్ నుంచి అవార్డులు అందుకోగా.. సోమవారం ఆటవీశాఖ, గ్రామపంచాయతీ అధికారులు విద్యార్థినులకు ఘనంగా సన్మానించారు. ఎఫ్ఎస్‌వో చంద్రరెడ్డి, మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సర్పంచ్ వెట్టి గంగా, అటవీశాఖ సిబ్బంది స్వాతి పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఉట్నూర్‌రూరల్: ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఏఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్సుకోల అశోక్ కోరారు. సోమవారం డీడీ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, పుస్తకాల పంపిణీ, నాణ్యమైన భోజనం, ఏకరూప దుస్తులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గిరిజన విద్యను పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారిని నియమించాలన్నారు.

వేధిస్తే సమాచారం ఇవ్వాలి

ఆదిలాబాద్‌టౌన్: మహిళలను వేధిస్తే సఖీ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సఖీ కౌన్సిలర్ నాగమణి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్, గణేష్‌నగర్, రవీంద్రనగర్ కాలనీల్లో జనశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ శిబిరాల్లో అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ యువతులను, బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే 181, డయల్ 100లకు సమాచారం ఇవ్వాలన్నారు. సఖీ కేంద్రం ద్వారా కౌన్సెలింగ్, న్యాయ, వైద్య, పోలీసు సహాయంతో పాటు తాత్కాలిక వసతి కల్పించడం జరుగుతుందన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఇచ్చోడ: మండల కేంద్రంలోని దేశ్‌ముఖ్‌నగర్ కాలనీలో సమస్యలరు పరిష్కరించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా దేశ్‌ముఖ్‌నగర్‌లో తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, అంతర్గత రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారని తెలిపారు. అనంతరం తహశీల్దార్ మోహన్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యాదర్శి కల్లెపెల్లి గంగాయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో ద్వారా మెరుగైన సేవలు

ఆదిలాబాద్: ఆర్టీసీ కార్గో ద్వారా మెరుగైన సేవలను అందిస్తున్నామని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన అన్నారు. ఆర్టీసీ కార్గో సర్వీస్ ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లోని పార్సిల్ కార్గో కార్యాలయంలో సోమవారం కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా కల్పన మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్గో ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ.. ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో కార్గో ఎగ్జిక్యూటివ్ షేక్ అన్సార్, ప్రశాంత్ రెడ్డి, బస్టాండ్ మేనేజర్ ట్రాఫిక్ విశ్వనాథ్, వందన పాల్గొన్నారు.